www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

**విలేకరులు కావలెను:**
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.
నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 18, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 275 | పేజీలు: 08 | వెల: 5/

## లోకేష్‌ను మూడుసార్లు కేటీఆర్ ఎందుకు కలిశాడు?

- అర్ధరాత్రి వేళ లోకేష్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు చేశారు?
- చీకట్లో కలవడం మీకు అలవాటే
- దుబాయ్‌లో మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడు కేదార్ డ్రగ్స్ తీసుకుని చనిపోయాడు
- డ్రగ్స్‌పై మాట్లాడకుండా కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకుంది కేటీఆర్ కాదా?
- సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్ హౌస్‌కి వెళ్లాలా?
- కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించడానికి సిద్ధం
- మీడియాతో చిట్‌చాట్ లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ:** తన ఢిల్లీ పర్యటన సందర్భంగా మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంచలన విషయం బయట పెట్టారు. ఏపీ మంత్రి, సీఎం చంద్రబాబు నాయుడు తనయుడు లోకేష్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూడుసార్లు రహస్యంగా భేటీ అయ్యారని వెల్లడించారు. ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కేటీఆర్ రహస్యంగా ఎందుకు కలిశారు? అర్ధరాత్రి వేళ లోకేష్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు చేశారు? లోకేష్‌తో మూడుసార్లు కేటీఆర్ ఎందుకు కలవాల్సి వచ్చింది అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కాపాడేం దుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దుబాయ్‌లో మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడు కేదార్ డ్రగ్స్ తీసుకుని చనిపోయాడని

మిగతా 2లో..



## మేఘా కమిషన్ల కోసమే బనకచర్ల

- బనకచర్లతో ఏపీకి లాభమేమీ లేదు
- రేవంత్ తెలంగాణ హక్కులు కాలరాస్తున్నడు
- ఇలాంటి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలే
- ఢిల్లీ మీటింగ్‌లో మొదట చర్చించిందే బనకచర్ల మీద
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, జులై 17 (వార్త వేదిక సూర్య):** రేవంత్ రెడ్డి తెలంగాణ హక్కులను కాలరాస్తున్నాడని.. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి గోదావరి నీళ్లను చంద్రబాబు గిఫ్ట్‌గా ఇచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ఇచ్చే కమీషన్ల కోసమే రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అన్నారు.

గురువారం బంజారాహిల్స్‌లోని తన

మిగతా 2లో..



## కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి

### - కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జులై 17 (వార్త వేదిక సూర్య):** తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకారం ఇవ్వాలని, వివిధ కీలక ప్రాజెక్టులకు తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కోరారు. ఇందులో భాగంగా సీఎంకు ఆయన ఓ లేఖను రాశారు.

జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశంలో తెలంగాణ ప్రభుత్వం చొరవను ఆకాంక్షిస్తూ మీ దృష్టికి తీసుకువస్తున్నాను. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (సీపీఎస్‌యూలు), ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్), నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సీఐఎల్).. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (పీఎస్‌పీ), బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

మిగతా 2లో..



## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

- నూతన రైలు మార్గాలు మంజూరు చేయండి
- కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి
- కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**ఢిల్లీ:** తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (ASIP) ప్రాజెక్ట్, మైక్రో LED డిస్ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్ కు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి

మిగతా 2లో..

## మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- ఆర్థిక స్వాతంత్రం ద్వారానే లింగ బేధం సమస్య నివారణ
- స్వయం సహాయక సంఘాలతో 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి
- రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే లింగ సమానత్వం సాధ్యం
- నిజాం కళాశాల గొప్పది.. పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నా
- ఒక రోజు నిజాం కళాశాలలో గడపాలని నిర్ణయించుకున్నా
- హైదరాబాద్ నిజాం కళాశాలలో వుమెన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లింగ అసమానతల సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్:** మహిళలకు ఆర్థిక స్వాతంత్రం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడే లింగ వివక్ష సమస్య నివారించే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం నిజాం కళాశా లలో మహిళా కమిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లింగ సమా నత్వం సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని ప్రకటించగానే ప్రతిపక్షాలు అపహాస్యం చేశాయి, కానీ మేం మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాం మొదటి ఏడాదిలకోట్లు 21,632 కోట్లు వడ్డీ లేని రుణాలు రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు పంపిణీ చేశామని వివరించారు. ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఈ రాష్ట్రంలోని మహిళల చేతిలో తిరిగితే ఆర్థిక స్వాతంత్రం, లింగ సమానత్వం సాధ్యమవుతుంది.. మూలం నుంచి సమస్యను పరిష్కరించాలని నిర్ణయించి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## హెచ్‌సిఏ అక్రమాలపై ఇడి ఫోకస్

- ఐదుగురిపై కేసులు నమోదు

**హైదరాబాద్,జూలై17(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరిగిన ఆర్థిక అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. ఈ కేసులో హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, అధ్యక్షురాలు కవిత యాదవ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ల కింద నమోదైంది. గతంలో హెచ్‌సిఏకు సంబంధించి నమోదైన రెండు కేసులను కలిపి ఈడీ కొత్త కేసును రిజిస్టర్ చేసింది. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ




## కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

- ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ,జూలై17(వార్త వేదిక సూర్య):** భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ- గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్ లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జామంథన్ కార్యక్రమంలో



## బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు

- ఎజెండాలోని ఇతర అంశాలపై కేంద్రం నిపుణుల కమిటీని నియమించింది
- గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో కుమ్మక్కై క్రిష్ణా నీటిని తాకట్టు పెట్టింది
- జల వివాదాలపై ఇరు రాష్ట్రాల సీఎంల మీటింగ్ కేంద్ర తొలి విజయం
- ఏళ్ల తరబడి నెలకొన్న జలవివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నదే కేంద్ర అభిమతం
- కేంద్రానికి ఇరు రాష్ట్రాలు సమానమే
- బీజేపీలో గ్రూపుల్లేవ్... ఉన్నదల్లా మోదీ గ్రూపే
- పార్టీ కోసం కష్టపడే వారందరికీ నిధులిస్తున్నా...
- గ్రూపుల పేరుతో రాజకీయాలు చేస్తే టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు
- పార్టీ కోసం పనిచేయకుండా బండి సంజయ్ వర్గమని మాట్లాడినా టిక్కెట్లు రావు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో 24న సిట్ ముందు విచారణకు హాజరవుతున్నా...
- కాళేశ్వరంలో ఏ స్థాయిలో అవినీతి జరిగిందో అధికారుల



అక్రమాస్తులే నిదర్శనం
- కాళేశ్వరంలో కేసీఆర్ కుటుంబం భారీ ఎత్తున దోచుకుంది
- సైకిళ్ల పంపిణీ చాలా మంచి కార్యక్రమం
- టెన్త్ చదివే వాళ్లందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా...
- హుజూరాబాద్ లో గ్రూపు తగదాలు, కాళేశ్వరం, బనకచర్లపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**హుజూరాబాద్, జులై 17 (వార్త వేదిక సూర్య):** బనకచర్ల విషయంలో ఇరు రాష్ట్రాలు తలో మాట చెప్పడం ఏ మాత్రం సరికాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న జల వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం

మిగతా 2లో..

హెల్త్ ప్యాకేజ్
Genie Diagnostics
MRP: ~~₹4000~~ కేవలం ₹999
జూలై 19నుండి 21 వరకు మెడికల్ హెల్త్ క్యాంప్

- Hemogram (18 tests)
- E.S.R (1 test)
- Glucose – (FBS)(1 test)
- HbA-1c (Sugar 3-month average) (2 tests)
- Bone Test – Calcium (1 test)
- Uric Acid (1 test)
- Lipid Profile (7 tests)
- Liver Function Profile (11 tests)
- Kidney Profile (4 tests)
- Electrolytes Profile (3 tests)
- Thyroid Profile – T3, T4, TSH (3 tests)
- Complete Urine Examination - CUE (17 tests)

సమయం:
ఉ.7:00 గంటల నుండి
మ.12:00 గంటల వరకు

ఇంటివద్దే సాంపిల్ కలెక్షన్ సదుపాయం ఉంది!

geniediagnostics@gmail.com https://geniediagnostics.in/ 7993278373
3-78/1, Plot No:3,First Floor,
Mallikarjuna Nagar,
Uppal Bus Depot, Hyderabad

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# మేఘా కమిషన్ల కోసమే బనకచర్ల

(మొదటి పేజీ తరువాయి)

నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఢిల్లీ మీటింగ్‌లో బనకచర్లపై అసలు చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించారని అన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో మొదట చర్చ జరిగిందే బనకచర్ల మీద అని తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు.

రేవంత్ రెడ్డి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి అని, తెలంగాణ హక్కులను కాలరాస్తోన్న ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

తన స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్ లో అని సీఎం చెప్తుంటారని.. ఇంకా కాలేజీలోనే ఉన్నాననుకొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను కట్టబెట్టారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో శాలువాలు కప్పుకొని సన్మానం చేయించుకొని రేవంత్ రెడ్డి బలికా బక్రా అయ్యారని.. ఆయన ఏం అయినా నష్టం లేదు కాని ఇక్కడ బలి అయ్యేది తెలంగాణ ప్రయోజనాలని ఆందోళన వ్యక్తంచేశారు.

ఢిల్లీ మీటింగ్ లో నాలుగు విజయాలు సాధించానని రేవంత్ చెప్పుకుంటున్నారని.. అందులో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని.. కేఆర్‌ఎంబీ ఏపీలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ సద్దిమోస్తున్నారని మండిపడ్డారు. బనకచర్లపై చర్చించేందుకు ఢిల్లీకే వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ అఫీషియల్ మీటింగ్‌కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం బనకచర్లపై సరైన రీతిలో చర్యలు తీసుకోకుంటే కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామన్నారు. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని.. బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గగని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జనాభా లెక్కల నుంచి తీసేశానని.. ఆయన ఎవరో తనకు తెలియదన్నారు. ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు.

# సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి రైల్ భవన్‌లో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎల్రక్టానిక్స్ పార్క్ ఏర్పాటుకు EMC 2.0 పథకం కింద తెలంగాణ వినతిని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎల్రక్టానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.రీజినల్ రింగ్ రైలు.. డ్రైపోర్ట్-బందరు ఓడ రేవు అనుసంధాన మార్గాలు తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు

సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని... ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

ఔషధాలు, ఎల్రక్టానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్ ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సీఎం అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలు మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇందులో భాగంగా వికారాబాద్-కృష్ణా (122 కి.మీ.- అంచనా వ్యయం రూ.2,677 కోట్లు, కల్వకుర్తి-మాచర్ల (100 కి.మీ.-అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు, డోర్నకల్-గద్వాల (296 కి.మీ.-అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్-మిర్యాలగూడ (97 కి.మీ.-అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిందన్నారు. ఇరు రాష్ట్రాలు వేర్వేరు ఎజెండాలతో సమావేశానికి హాజరయ్యానని, అయినప్పటికీ ఆయా ఎజెండాలలోని అంశాలపై నిపుణులు, ఉన్నతాధికారులతో ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించిందన్నారు. కేంద్రం సాధించిన తొలి విజయమిది అని పేర్కొన్నారు. గురువారం హుజూరాబాద్‌లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలతో కలిసి మాట్లాడారు. ఏమన్నారంటే...

సంతోషదాయకం. కేంద్రం ఈ విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పూర్తిగా స్వాగతిస్తున్నా. ఏళ్ల తరబడి రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలున్నాయి. దీనిన బూచిగా చూపి కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయి. అందుకే ఈ వివాదాల పరిష్కారం కోసం కేంద్రం ఫెసిలిటేటర్ పాత్రను పోషించింది. నిన్న మీటింగ్ తరువాత రెండు రాష్ట్రాల సీఎం, మంత్రులు బనకచర్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యమేసింది. లోపల ఏం జరిగిందో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పష్టం చేయాలి. నిన్న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది.వాస్తవానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వేర్వేరుగా సొంత ఎజెండాతో మీటింగ్ కు వెళ్లారు. కేంద్రానికి ఇరు రాష్ట్రాలూ సమానమే. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే ఇరు రాష్ట్రాల సీఎంతో మీటింగ్ పెట్టింది. ఇది కేంద్రం సాధించిన విజయం. కేంద్రానికి సొంత ఎజెండా లేదు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలన్నదే కేంద్ర ఉద్దేశం. ఇరు రాష్ట్రాల ఎజెండాలను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ఆయా ఎజెండాలలోని అంశాలపై

ఉన్నతాధికారులు, నిపుణులతో కూడిన కమిటీని నియమించింది. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు వెంటనే ఆ కమిటీ ముందు హాజరై ఆయా అంశాలపై అభ్యంతరాలను వ్యక్తం చేయాలని కోరుతున్నా. కేంద్రం ఇంత మంచి నిర్ణయం తీసుకున్నా కనీసం ఇరు రాష్ట్రాల సీఎంలు కనీసం కృతజ్ఞతలు తెలపకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా.

జల వివాదాలపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు విడ్డూరం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీలో నాటి ప్రభుత్వంతో కుమ్మక్కై క్రిష్ణా జలాలను ఏపీకి తాకట్టు పెట్టారు. ఈ ప్రభుత్వం కూడా అదే పంథాలో ఉన్నట్లుంది. అందుకే రెండు పార్టీలు కలిసి బనకచర్లపై లేనిపోని వివాదాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నాయి. ఈ రెండు పార్టీల పాలనవల్ల తెలంగాణ ప్రజలకు ఒనగూరిందేమీలేదు.

బీసీల రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ చాలా క్లియర్ గా ఉంది. 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే అందజేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదించే బాధ్యతను మేం తీసుకుంటాం. అట్లా కాకుండా 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదు. బీసీల ముసుగులో తెలంగాణలో ముస్లింలందరికీ నూటికి నూరుశాతం రిజర్వేషన్లు అందించే కుట్ర జరుగుతోంది.

రాష్ట్రంలో 51 శాతం బీసీ జనాభా ఉంది. అందులో 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇస్తాననడం ఎంత వరకు కరెక్ట్? అందులోనూ మోదీ ప్రభుత్వం ఇప్పటికే 27 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ బీసీలకు ఒనగూరిస్తోంది ఏమిటి? కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది. గతంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి బీసీల పొట్ట కొట్టారు. ఇక 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు అమలు చేస్తే ఇక స్థానిక సంస్థల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరగబోతోంది. బీసీ సంఘాలు వీటిని గమనించాలని కోరుతున్నా.

కాళేశ్వరం ప్రాజెక్టులో ఇరిగేషన్ అధికారుల అవినీతిని చూస్తే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఏసీబీ దాడుల్లో వందల కోట్లు పట్టుపడుతున్నాయి. కాళేశ్వరంలో అంచనాల పెంచి ఏ విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందో వీళ్లను చూస్తే అర్థమైతోంది. ఇవిగాకాకుండా డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ సహా కేసీఆర్ కుటుంబంపై ఎన్నో అవినీతి కేసులున్నా... గత 19 నెలలుగా ఒక్కటంటే ఒక్క కేసు విషయంలోనూ కేసీఆర్ కుటుంబాన్ని దోషులుగా తేల్చలేకపోయింది. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలకు ఇది నిదర్శనం. రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయి. తక్షణమే కాళేశ్వరంసహా బీఆర్ఎస్ అవినీతి స్కాంలపై సీబీఐ విచారణ కోరితే జరిపేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఈనెల 24న విచారణకు రావాలని సిట్ పోలీసుల నుండి సమాచారం వచ్చింది. ఈనెల 24న విచారణకు హాజరవుతా. ఫోన్ ట్యాపింగ్ విషయంలో నాకు తెలిసిన వాస్తవాలన్నీ సిట్ ముందుంచుతా.

భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు లేదు. ఉన్నదల్లా మోదీ గ్రూప్. బీజేపీ గ్రూప్. బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఉండదు. జెండా కోసం, పార్టీ కోసం పనిచేయాలి. అంతే తప్ప వ్యక్తి కోసం పనిచేస్తే ప్రోత్సహించే ప్రసక్తే లేదు. బండి సంజయ్ వర్గమైనా సరే... ఇంకే వర్గమైనా సరే. ఉపేక్షించే ప్రసక్తే లేదు. టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు. అసలు బీజేపీలో వర్గాల ఊసే లేదు. ఎక్కడా లేనిదే ఇక్కడే ఫలానా వర్గమనే వాదనలు ఎందుకొస్తున్నయ్.

ఇక్కడ నా పక్కన కూర్చున్న వాళ్లలో ఇంతకుముందు ఎవరితో ఉన్నారో మీకు తెలుసు? ఇప్పుడు వీళ్లంతా పార్టీలోనే ఉన్నారు కదా? అంతెందుకు ప్రతి గ్రామంలో ఏ వర్గం వాళ్లు వచ్చినా సంబంధం లేకుండా పార్టీ కోసం కష్టపడుతున్న వాళ్లను గుర్తించి వాళ్లకు ఎంపీ లాడ్స్, ఈజీఎస్ నిధులను అందిస్తున్నా. పార్టీ కోసం కష్టపడే వారిని గెలిపించే బాధ్యత మాపై ఉంది. అందుకే తెలంగాణలో అత్యధికంగా 219 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధులను కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చి రోడ్లు వేయిస్తున్నా.

ఈసారి మరో రూ.150 కోట్లదాకా సీఆర్ఐఎఫ్ నిధులు తీసుకురాబోతున్నా. అట్లాగే అడిగిన వాళ్లందరికీ బోర్లు వేయిస్తున్నా. అయితే కొందరు కావాలనే గిరిగీసుకుని ఫలానా వర్గమని మాట్లాడితే మాత్రం వాళ్లకు టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు. అది బండి సంజయ్ వర్గమైనా సరే. ఇకనైనా అట్లాంటి వర్గాలను పక్కనపెట్టి అందరూ కలిసి ఒకేతాటిపైకి రావాలి. మీకు ఇంకో విషయం చెప్పాలే. పార్లమెంట్ ఎన్నికల్లో నేను 2.25 లక్షల మెజారిటీతో గెలిచానంటే దానికి కారణం కార్యకర్తలు పడ్డ కష్టమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వాళ్లకు టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా. అంతెందుకు జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి ఒకప్పుడు నాకు వ్యతిరేకంగా పనిచేశారు. కానీ విద్యార్థి దశ నుండే ఆయన కమిట్‌మెంట్ ఏమిటో నాకు తెలిసి. అందుకే అధ్యక్ష పదవి ఇచ్చినం. దయచేసి ఇట్లాంటి వాటిని మీడియా కూడా ప్రోత్సహించొద్దని కోరుతున్నా.





# ఉమ్మడి నల్గొండ జిల్లాపై కాషాయ జెండా ఎగరేద్దాం

- అది మిర్యాలగూడ నుంచే ప్రారంభిద్దాం
- దానికోసం యుద్ధం చేయాల్సిందే
- మీ వెనక నేనున్నా
- బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యం
- బీజేపీలో ఎమ్మార్పీస్ నేతల చేరికల సందర్భంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు సమక్షంలో మిర్యాలగూడకు చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు దైద రవి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ రాష్ట్ర నేత, మిర్యాలగూడ పాలక్, సినీనటి కవిత, జిల్లా పార్టీ అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, మదన్‌మోహన్. పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్‌రావు ఏమన్నారంటే.. భారతీయ జనతా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం. ఇంకొన్ని రోజుల్లో మరింత పెద్ద ఎత్తున నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ రాష్ట్రాన్ని రక్షించుకోవాలంటే బిజెపిలో చేరాలి. బీజేపీ తోనే బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యమని రాష్ట్ర ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నాను. మిర్యాలగూడను బిజెపి కంచుకోటగా మార్చి, అక్కడ భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరు పనిచేయాలి. మోదీ నాయకత్వంలో నల్లగొండ జిల్లాపై కాషాయ జెండా ఎగరేసేందుకు ప్రతి కార్యకర్త సుశిక్షితుడైన సైనికుడిలా పనిచేయాలి. మిర్యాలగూడ నుంచే బీజేపీ విజయ ప్రస్థానం ప్రారంభం కావాలి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్‌కోటను బద్దలు చేసి, బీజేపీ జెండా ఎగరేయాలంటే సుదీర్ఘ ప్రణాళిక, యుద్ధం అవసరం. దానికి సిద్ధంగా ఉండండి. మీ వెనుక నేనున్నా.



# హెచ్‌సిఎ అక్రమాలపై ఇడి ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

అనుమానిస్తోంది. ఈ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై లోతైన దర్యాప్తు చేపట్టేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఈడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు తెలంగాణ సీఐడీ కస్టడీలో ఉన్నారు. సీఐడీ విచారణ పూర్తయిన వెంటనే ఈడీ వారిని

తమ కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది. హెచ్‌సిఎలో జరిగిన ఆర్థిక అక్రమాలు, నకిలీ పత్రాల సృష్టి, ఐపీఎల్ టికెట్ల అక్రమ విక్రయాలు, ఆటగాళ్ల ఎంపికలో అవకతవకలు వంటి ఆరోపణలు ఈ కేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. జగన్‌మోహన్ రావు అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి నకిలీ పత్రాలను ఉపయోగించారని, శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌ను అక్రమంగా ఏర్పాటు- చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా ఈడీ ఈ కేసులో జోక్యం చేసుకుంది. సీఐడీ ఇప్పటికే నిందితులను ఆరు రోజుల కస్టడీలోకి తీసుకుని విచారణ జరుపుతోంది. ఈ విచారణలో రూ.170 కోట్ల ఆర్థిక కుంభకోణం, ఐపీఎల్ 2025 సీజన్‌లో టికెట్ బ్లాక్‌మెయిల్, నిధుల దుర్వినియోగం వంటి కీలక విషయాలు బయటపడ్డాయి.

# కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు ?10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయి.

**కీలకమైన ప్రతిపాదనలు**

తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం.

గ్రిడ్ స్టెబిలిటీ, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్)ను అభివృద్ధి చేయడం.

క్రిటికల్ బ్యాలెన్సింగ్ కెపాసిటీని అందించేందుకు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాల అధ్యయనం, అమలు.

ప్రాజెక్టు అమలును వేగవంతం చేయడానికి, స్థానిక ఆర్థిక ప్రయోజనాలను పెంచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలతో లేదా బొగ్గు కంపెనీలు స్వతంత్ర ప్రాతిపదికన జాయింట్ వెంచర్ మోడల్స్ ఏర్పాటు చేయడం.

ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరం. ఈ ప్రాజెక్టులు కర్బన ఉద్గారాలను తగ్గించడం, గాలి నాణ్యతను మెరుగుపరచడం, సహజ వనరుల నిర్వహణ తదితర విషయాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. వీటి ద్వారా ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, ఇంధన భద్రతతోపాటుగా, అవసరమైనంత మేర విద్యుత్ ను అందుబాటులోకి తీసుకురావడం, సమ్మిళిత అభివృద్ధి, జీవన ప్రమాణాలను పెంచడం వంటి సామాజిక-ఆర్థిక ప్రయోజనాలు కూడా లభించనున్నాయి.

ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరం. ఇందుకోసం మీరు ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నాను. మీ జోక్యంతోనే ఈ ప్రాజెక్టులు వేగంగా, సమర్థవంతంగా అమలు అవుతాయని విశ్వసిస్తున్నాను.

పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ.. రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోంది. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో.. ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుంది.తెలంగాణకు ఉన్న పునరుత్పాదక విద్యుదుత్పత్తి సామర్థ్యం, హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని.. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని మరో మెట్టు ముందుకు తీసుకెళ్తాయి. దీంతోపాటుగా భారతదేశం సుస్థిర ఇంధన పరివర్తన దిశగా చేస్తున్న కృషిలో తెలంగాణ కీలక పాత్ర పోషించడానికి ఇదొక చక్కటి అవకాశం. భారతదేశపు దీర్ఘకాల ప్రణాళికలైన ఇంధన భద్రత, పర్యావరణ పరిరక్షణను సాకారం చేసుకోవడంలో భాగంగా ఆర్థిక పురోగతిని, అభివృద్ధి అవకాశాలను సమతుల్యం చేసుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అత్యంత కీలకం.పర్యావరణ పరిరక్షణతోపాటుగా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారంలో మీ చొరవ కీలకం. తెలంగాణలో రానున్న ఈ సానుకూల మార్పుకు మీ సహకారాన్ని కోరుతూ.. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, మా శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలనుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలియజేస్తున్నాను.

# లోకేష్‌ను మూడుసార్లు కేటీఆర్ ఎందుకు కలిశాడు?

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ అన్నారు. దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టును తెలంగాణకు తెప్పించినట్లు తెలిపారు. కేటీఆర్ గంజాయి బ్యాచ్. అతని చుట్టూ ఉండేవాళ్లు డ్రగ్స్ తీసుకుంటారు. డ్రగ్స్ తీసుకునే కేటీఆర్ తో తానేం మాట్లాడతానని ఎద్దేవా చేశారు. మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని చెప్పారు. వైట్ ఛాలెంజ్ విసిరితే పారిపోయిన వ్యక్తి కేటీఆర్. డ్రగ్స్‌పై మాట్లాడకుండా కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకుంది కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లాగా తాము ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేయలేదని, చేయబోమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏం జరిగిందో వారి కుటుంబసభ్యులే బయటికి వచ్చి చెబుతున్నారు. తన సొంత ప్రయోజనాల కోసం కాకుండా తెలంగాణ ప్రయోజనాల కోసమే తాను ఢిల్లీకి వెళ్తున్నానని చెప్పారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్ హౌస్‌కి వెళ్లాలా? రేవంత్ ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని ఆరోపించారు. కేసీఆర్ మొదట అసెంబ్లీకి రావాలని సూచించారు.

కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించ డానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండు న్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు. బతుకమ్మ చీరలు, కేటీఆర్ కిట్ మినహా పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు రాయడం ఆపేసి, ఒక ప్రణా ళికతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రిపై నమోదైన కేసు రద్దు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై 2019లో నమోదైన క్రిమినల్ కేసును తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. ఈ కేసు ఐపీసీ సెక్షన్లు 447, 427, 506 r/w 34, 198, 120-ఎ, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచార నిరోధక) చట్టం, 2016లోని సెక్షన్లు 3(1)(f)(g)(r) & (s) (va) కింద నమోదైంది. జస్టిస్ మౌషుమి భట్టాచార్య నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును రద్దు చేస్తూ, నిందితుడిని సంఘటనతో సంబంధం కలిగి ఉన్నట్టు ఎటువంటి ఆధారాలను ప్రాసిక్యూషన్ సమర్పించలేకపోయిందని పేర్కొంది. ఆరోపణల ఆధారంగా కేసు నమోదైందని, నిందితుడు సంఘటన స్థలంలో ఉన్నట్టు నిరూపించకుండా దోషిగా నిర్ధారించడానికి ఆ ఆరోపణలు ఆధారం కావని ధర్మాసనం తెలిపింది.

ఆసక్తికరంగా, ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు, ఫిర్యాదిదారుడు తరపున వాదించిన న్యాయవాది సుప్రీం కోర్టులో ఒక బదిలీ దరఖాస్తు దాఖలు అయిందని, ఈ విషయాన్ని హైకోర్టులోని మరొక బెంచ్ ముందు విచారణకు జాబితా చేయాలని కోరినట్టు కోర్టు ముందు పేర్కొన్నారు. ఫిర్యాదిదారుడు తన వాదనలను ప్రవేశపెట్టే అవకాశం ఇవ్వలేదని ఆ దరఖాస్తులో పేర్కొన్నారు.ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత, జస్టిస్ మౌషుమి ఈ బదిలీ దరఖాస్తు విచారణ చివరి దశలో, ఉత్తర్వుల కోసం కేసు రిజర్వ్ చేయబడిన తర్వాత దాఖలు చేయబడిందని నమోదు చేశారు. అలాగే, బదిలీ దరఖాస్తు ఎప్పుడు దాఖలు చేయబడిందనే తేదీ సమాచారం లేదని ధర్మాసనం పేర్కొంది.

ఫిర్యాదిదారుడికి తన వాదనలను సమర్పించే అవకాశం ఇవ్వలేదన్న వాదనపై, ధర్మాసనం ఇలా నమోదు చేసింది... “ఈ కేసు నా ముందు బహుళ సందర్భాలలో జాబితా చేయబడింది, ఫిర్యాదిదారుడు విస్తృతమైన వాదనలను సమర్పించారు, తన వాదనలకు మద్దతుగా తీర్పులను సమర్పించారుబీ ఆ తీర్పులు ఈ ఉత్తర్వులో స్థానం పొందాయి.” ఆ కేసు వివరాలివి. ఎ. రేవంత్ రెడ్డి vs. తెలంగాణ రాష్ట్రం. CRLP 4162 ఆఫ్ 2020. పిటిషనర్ తరపు న్యాయవాది: రవమత్ గిరి కుమార్. రెస్పాండెంట్ తరపు న్యాయవాది: పబ్లిక్ ప్రాసిక్యూటర్.

# కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ- శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరపున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్ లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు- చేయాలని అభిప్రాయపడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం

నేతృత్వంలోని మరిన్ని పెట్టు-బడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.






## బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థలో వనమహోత్సవం

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 17(వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని 14వ డివిజన్ లోని భవాని నగర్ కాలనీలో 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా గురువారం, జూలై 17, 2025న వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శరత్ చంద్ర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా ప్రాణవాయువునిచ్చే మొక్కలను పెంచి, బండ్లగూడ



జాగీర్‌ను పచ్చదనంతో నింపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి. డి. చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ టీ. పర్వతాలు, డి.వై.జి.జి. జి. యాదయ్య, ఏ.ఈ.ఈ. వి. రాజ్ కుమార్, వివిధ సెక్షన్ అధికారులు, సూపర్‌వైజర్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, డి.ఈ.ఓ.లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్.పి.లు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఎస్.హెచ్.సి. సభ్యులు, శానిటరీ జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్ కాలనీ వాసుల అభ్యర్థనకు శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ తక్షణ స్పందన

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 17(వార్త వేదిక సూర్య): ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు గురువారం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ని కలసి కాలనీలో శాశ్వత అవసరాల పనుల కోసం విజ్ఞప్తిపత్రం సమర్పించారు. వార్తవెంటనే స్పందించిన శాసన సభ్యులు సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ నెం.14 (మార్కెట్ రోడ్ వెనుక వైపు రహదారి)కి కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు



వెంటనే మంజూరు చేయించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ గారికి మరియు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన సాగర్ గౌడ్ కి ప్రశాంత్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేశారు.

## తపాలాలో ఐటి 2.0 ఆధునిక సేవలు

**- పోస్టల్ ఎస్పి డి.శ్రీహరి**

సంగారెడ్డి,జూలై 17(వార్త వేదిక సూర్య): పోస్టల్ వినియోగదారులకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు ఆధునిక తపాలా టెక్నాలజీ ఐటీ 2.0 ప్రవేశపెడుతున్నట్టు తపాలా శాఖ ప్రకటించింది. తెలంగాణ తపాలా సర్కిల్ ఆఫీస్ మరియు రీజనల్ ఆఫీస్ ఆదేశాల మేరకు సంగారెడ్డి డివిజన్లో ఈ సేవలు ఈనెల



22 నుండి అందుబాటులోకి వస్తాయని డివిజనల్ సూపరింటెంట్ శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేప థ్యంలో జూలై 21న ఆ డివిజన్ పరిధిలోని అన్ని పోస్ట్ ఆఫీస్‌లో ఇలాంటి లావా తేదీలు జరగవని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు

నల్లగొండ,జూలై 17(వార్త వేదిక సూర్య): మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట ఎమ్మెల్యే నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం పోరాడే జననేత గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి కి బిఆర్ఎస్ పార్టీ నాయకులు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ



సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, నార్కెట్ పల్లి మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పుల్లల ముత్తయ్య,మాజీ సర్పంచ్ మల్లా బాలకృష్ణ,పాశం సత్తిరెడ్డి, ప్రజ్ఞాపురం రామకృష్ణ,ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర పోరాటం!

**-రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్**

**-ఇంటి స్థలాల కోసం త్వరలో ఉద్యమం !**

**-జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**

సంగారెడ్డి, జూలై 17(వార్త వేదిక సూర్య): జర్నలిస్టుల హక్కులను సాధించేందుకు నిరంతరం పోరాడే సంఘం టి యు డబ్ల్యూజే (ఐ జేయు) మాత్రమే నని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే పైసల్ అన్నారు. గురువారంనాడు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ దశాబ్దాలుగా జర్నలిస్టుల కోసం తమ సంఘం పోరాడుతుందని చెప్పారు. మండల స్థాయి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను సాధించడం లోనూ, హెల్త్ కార్డులు మంజూరు చేయడంలోనూ తమ సంఘం ఎంతో కృషి చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో హెల్త్ కార్డుల గురించి అనేకసార్లు విన్నవించామని, ఫలితం లేకపోయిందని చెప్పారు. ఈ ప్రభుత్వ హయాంలో కూడా అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు .త్వరలో దీనిపైన ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరిని కలిసి తొలుతగా విన్నవిస్తామని అన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే అవసరమైతే మహాధర్నా చేపడతామని తెలిపారు. వచ్చే ఆగస్టు నెల రెండో తేదీ వరకు జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు.

జిల్లా యూనియన్ అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని అనేకమంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు రాలేదని చెప్పారు జిల్లా కేంద్రంలో సంగారెడ్డి తో పాటు అనేక చోట్ల జర్నలిస్టులు విన్నవిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. అందుకని త్వరలో దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డును అందించేందుకు తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఆలస్యం జరుగుతున్నందున జర్నలిస్టు కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి జర్నలిస్టులకు వైద్యం భారంగా మారిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే హెల్త్ కార్డుల పాలసీని ప్రకటించాలని కోరారు. జర్నలిస్టుల గ్రూప్ ఇన్సూరెన్స్ పై కూడా జిల్లా స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంటామని అన్నారు. యూనియన్ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు అనేక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ,ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్ధిక్, హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, అజిత్, సిద్దన్న పాటిల్, విల్సన్, మసూద్ ఖాన్, మథిన్, మల్లేశం బాసిత్, ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, సత్యనారాయణ, వెంకటేష్ యాదగిరి, హాజీ, నరేష్, మినాజ్, ఆంజనేయులు సంతోష్ , హరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ధ్వంసం

**ప్రభుత్వ స్థల కబ్జాకు అక్రమార్కుల యత్నం**

**శ్యాండ్ బజారు పనులు జరుగుతుండగా ఘటన**



చెన్నూరు, జూలై 17(వార్త వేదిక సూర్య): జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణకు అక్రమార్కులు మరోమారు యత్నించారు. పట్టణ శివారు సర్వే నెం 863లో గల ప్రభుత్వ స్థలంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూర్ పరిసర ప్రాంత ప్రజలకు గోదావరి ఇసుక అందించేందుకు గానూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న శ్యాండ్ బజారు పనులను నిలిపి వేసి, అట్టి స్థలంలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును ధ్వంసం చేశారు. గత కొన్నేళ్ళుగా పలువురు బీఆర్ఎస్ నాయకులు జర్నలిస్టులకు ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలంపై కన్నేసి కబ్జా చేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుండగా కొద్ది రోజుల క్రితం దానిని ప్రభుత్వ స్థలంగా గుర్తించి రెవెన్యూ అధికారులు హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రెండు సార్లు హెచ్చరికా బోర్డు తొలగించినా ఎలాంటి చర్యలు తీసుకోని కారణంగానే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు అక్రమార్కులు రెచ్చిపోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తూ మూడు సార్లు హెచ్చరికా బోర్డు మాయం చేసిన అక్రమార్కులపై ఓ సారి నామమాత్రంగా కేసు నమోదు చేసి కనీసం హెచ్చరించకుండా వదిలి వేశారని, ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానికులు, జర్నలిస్టులు కోరుతున్నారు. ఈ విషయమై చెన్నూరు ఎమ్మార్వో మల్లికార్జున్ ను వివరణ కోరగా, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తు హెచ్చరికా బోర్డు ధ్వంసం చేసిన వారిపై పోలీసులకు పిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# వినాయక్ నగర్‌లో నూతన సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 17(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లో వినాయక్ నగర్‌లో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు పనులను నియోజకవర్గ ఇంచార్జ్ మరియు డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి జి హెచ్ ఎం సి, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ & ఎస్ బి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. మిగిలి ఉన్న రోడ్డు పనులకు నూతన అంచనాలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సాయిబాబా నగర్‌లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యను పరిశీలించడంతో పాటు, రానున్న బోనాల పండుగ దృష్ట్యా అమ్మవారి



ఆలయం పరిసర ప్రాంతాల్లో ప్యాచ్ వర్క్, మరమ్మతులు తక్షణమే ప్రారంభించాలని సూచించారు. ప్రజా అవసరాల పరిష్కారమే తన ధ్యేయమని, అధికారులు సమస్యలు ఎదురవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి బస్తీ వాసికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారులతో చర్చించి తక్షణమే పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ & ఎస్ బి సూపర్‌వైజర్ లోక్‌నాథ్, శశిధర్ రెడ్డి, సంతు గౌడ్, భూషణ్, నర్సింగ్ ముదిరాజ్, బబ్లూ, మన్మోహన్ రెడ్డి, అనిల్, అశోక్, చంపకలాల్, శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# బెస్ట్ ఫార్మసిస్ట్ అవార్డు అందుకున్న ఏర్వ వందన

**ప్రజారోగ్యం కోసం సేవలందించిన వందనకు ఘన గౌరవం**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 17(వార్త వేదిక సూర్య): కామినేని హాస్పిటల్ రంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఐదు డివిజన్లకు చెందిన పలువురు ఆరోగ్య సిబ్బందికి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు అందజేశారు. ఈ అవార్డు గ్రహీతల్లో రాజేంద్రనగర్ డివిజన్ నుండి హాసన్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనిచేస్తున్న ఫార్మసిస్ట్ ఏర్వ వందన కూడా ఉన్నారు. ఆమెను ఫార్మసిస్ట్ క్యాడర్‌లో "బెస్ట్ పెర్ఫార్మర్"గా ఎంపిక చేసి సత్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు (డిహెచ్ఎంఓ) మరియు ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ విజయపూర్ణిమ (డిప్యూటీ డిహెచ్ఎంఓ) వందనకు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మరియు డాక్టర్ విజయపూర్ణిమ మాట్లాడుతూ... ప్రజారోగ్యం కోసం నిబద్ధతతో సేవలందిస్తున్న సిబ్బందిని గుర్తించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశ్యం. ఫార్మసిస్ట్ వందన ఎంతో పరిశుభ్రతతో, సమయపాలనతో తమ విధులను నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆమె ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు," అని కొనియాడారు. అవార్డు అందుకున్న ఫార్మసిస్ట్ ఏర్వ వందన మాట్లాడుతూ... ఈ అవార్డు నాకు గర్వకారణమైన విషయమే కాకుండా, సేవల పట్ల మరింత బాధ్యతను కలిగించింది. నా కృషిని గుర్తించి గౌరవించిన అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గౌరవాన్ని నా రాజేంద్రనగర్ డివిజన్‌కు అంకితం చేస్తున్నాను,అని అన్నారు.




# మహాసభలు విజయవంతం చేయండి

**- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 22న యాదాద్రి భువనగిరి జిల్లా రాయిగిరిలోని లింగబసవ గార్డెన్‌లో నిర్వహిస్తున్న గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మహాసభల ప్రచార కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభలకు గొల్ల,కురుమలు గొంగళ్ళు,డోలు,తాళం,గజ్జెలు ధరించి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. గొల్ల,కురుమలు,గొర్రెల మేకల పెంపకం దారులు తమ సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గొర్రెలు, మేకలకు మేత,నీరు,వైద్యం అందించా లన్నారు. గొర్రెలకు భీమా చేయాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన కాపరులకు పింఛన్లు ఇవాళ అన్నారు. కాపరులకు సబ్సిడీపై రుణాలు ఇవ్వాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన కాపరులకు ఎక్స్రేషియో వర్తింప చేయాలన్నారు. చదువుకున్న యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ,కాంగ్రెస్ మేనిఫెస్టో లో ప్రకటించిన రూ. 2లక్షల నగదు బదిలీ వెంటనే వర్తింప చేయాలన్నారు. తొమ్మిది నెలలుగా గోపాలమిత్రలకు వేతనాలు ఇవ్వడం లేదని విమర్శించారు.

రోగాలతో గొర్ల మేకలు చనిపోతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి మందులు అందడం లేదన్నారు. సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు వేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు నట్టల మందులు వేయలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 22,23 తేదీలలో రాయగిరిలో జరుగు జిల్లా మహాసభలకు,సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు,గొల్ల కురుమలు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహ్మ,జిల్లా సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు బద్దుల వెంకటేష్, జెనిగల యాదయ్య,గాజుల అంజయ్య,బాతుక శేఖర్,వరద నాగార్జున,సిరగోని మారయ్య,దామ మల్లేష్,గుండె మల్లేశం, కేసాని మల్లేష్,గోపాల్, మర్రి మహేందర్ పాల్గొన్నారు.

# పల్లెల్లో లైబ్రెరీల ఏర్పాటుకు కృషి చేయాలి

**ములయాళం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేకల బాలు యాదవ్**



**యాదాద్రి భువనగిరి, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** పుస్తక పఠనం ప్రతీ మనిషిలోని నూతన వ్యక్తినీ ఆవిష్కరించరిచ డానికి ఉపయోగ పడుతుంది అని ములయాళం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేకల బాలు యాదవ్ అన్నారు . యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శనశాల ని ఆయన సందర్శించారు .పలు పుస్తకాలను పరిశీలించారు నిర్వాహకులతో మాట్లాడి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.

పట్టణ కేంద్రంలో ఇలాంటి పుస్తక ప్రదర్శన నిర్వహించడం ఛాల మంచి విషయం అని అన్నారు. ఇలాంటి ప్రదర్శన ల వల్ల ప్రజలకు పుస్తక పఠనంపై ఆసక్తి పెరుగుతుంది అని అన్నారు. ఇలాంటి పుస్తక ప్రదర్శన లు కేవలం జిల్లాకేంద్రాలకు పరిమితం కాకుండా మండల కేంద్రాలలో, గ్రామాల్లో కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది ఆశా బావం వ్యక్తం చేశారు. అలాగే గ్రామాల్లో లైబ్రరీ లు ఏర్పాటు చేయడం వలన కూడా పెద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. గ్రామాల్లో ఉండే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉంటారని సూచించారు. ఒక మంచి పుస్తకం మంచి స్నేహితునితో సమానం అని పెద్దలు అన్నారు .అలాంటి పుస్తకాలను మనం గ్రామాల్లో యువకులకు పరిచయం చేస్తే వారి భవిష్యత్ కి మెరుగైన బాటలు వేసిన వారం అవుతామని అన్నారు. గ్రామాల్లో లైబ్రరీ ఏర్పాటు కోసం ప్రజా ప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని కోరారు. అలాగే పుస్తక పఠనంపై యువతి,యువకులు మక్కువ పెంచుకోవాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**



**రామన్నపేట, జూలై17(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలో గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసంఓ సిపిఎం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం ఆనగంటి నగేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికిజల్లెల పెంటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల గ్రామాల్లో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధ్యయనం చేసి వారికి అండగా పోరాటం చేయాలని అన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ప్రజలను ఓటు సరుకుగా మార్చుకొని గద్దెనెక్కి ప్రభుత్వాలు ప్రజల్ని మోసగిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరల భారంతో మోయలేని ఖర్చులతో, చేసిన పనికి కనీస కూలీ అందక ప్రజల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందాన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ నిబద్ధతగా నిజాయితీగా పోరాడే సిపిఎం పార్టీ మాత్రమే ప్రజలకు ప్రత్యామ్నాయమని తెలిపారు. గత కాలం నుండి సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని ప్రతి సమస్యకు పోరాటమే మార్గం తప్ప వేరేది కాదని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య వైశాల్యాలు పెంచుతూ మత ఉన్మాద ధోరణితో గ్రామీణ ప్రాంతాల్లో ముందుకొస్తుందని బిజెపి విష బీజాన్ని నిలువరించేందుకు సిపిఎం కార్యకర్తలు మరింత కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం గెలుపు కోసం కార్యదీక్షతో పనిచేయాలని, ప్రజల్లో సిపిఎం పట్ల అమితమైన నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, మూషం నరహరి, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గ్రామాల శాఖా కార్యదర్శులు కొమ్ము అంజమ్మ,జోగుల ధనలక్ష్మి, గంటెపాక శివకుమార్, కునూరు మల్లేశం,గోగు లింగస్వామి, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు, పావిరాల మత్స్యగిరి,గంగాదేవి మల్లేష్, దోమలపల్లి నరసింహ, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, కంబాలపల్లి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**మోత్కూరు, జూలై17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి - సుమలత దంపతుల చిన్నారులు నిహారిక, మిక్కీ నూతన పట్టు వస్త్రాలంకరణ గురువారం స్థానిక వై.జే. ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ బొల్లేపల్లి వెంకటయ్య, చైర్మన్ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ ఎంపిటిసి లెంకల వేణు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, గ్రంథాలయం మాజీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, వైస్ చైర్మన్ పోలినేని స్వామి రాయుడు, స్థానిక నాయకులు కోమటి జనార్ధన్, సుంకిశాల అనిల్ మందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ శ్రీ వాణి

**భూదాన్ పోచంపల్లి, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** ఉత్తమ వైద్యాధికారిగా భూదాన్ పోచంపల్లి మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శాలువాతో ఘనంగా సత్కరించి షీల్డ్ ప్రశంస పత్రాన్ని గురువారం అందజేశారు. మండల స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జలాల్ పూర్ ఉపకేంద్రానికి సుమతి, ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్త పద్మలకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రోగ్రాం ఆఫీసర్లు , మండల వైద్యాధికారులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ కళాశాలలోనే
# నాణ్యమైన విద్యా బోధన

**వలిగొండ, జులై 17 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ కళాశాలల్లోని నాణ్యమైన విద్యాబోధన కొనసాగుతుందని ఇంటర్ బోర్డు అదనపు కార్యదర్శి భీం సింగ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి కళాశాలో వసతులను పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్ మీడియట్ దశనే కీలకం అని, విద్యార్థుల దశనే మారుస్తుందని, విద్యార్థులు క్రమం తప్పక హాజరు కావాలని అన్నారు. తల్లి తండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా కష్టపడి ఇష్టంతో శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఇంజనీరింగ్ తదితర కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్, అధ్యాపకులు పరుశురాం, కృష్ణ, వెంకటాచారి, మురళి, బిక్షం, విజయ్, గోపీనాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**వలిగొండ, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పేద ప్రజలకు పంపిణి చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలువర్తి,మొగిలిపాక, కేర్చిపల్లి, పులిగిల్ల



, కంచనపల్లి, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై పరిశీలించి నిర్మాణపనులు వేగవంతం చేయాలని లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నరేందర్, సైదులు, స్నేహలత, మత్స్యగిరి, పావని, సరిత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో నాంపల్లి MPP, ZPTC స్థానాలు బీసీలకి కేటాయించాలి

**- నాంపల్లి మండల బిసి యూత్ అధ్యక్షులు నాంపల్లి సతీష్**



**నాంపల్లి, జూలై17(వార్త వేదిక సూర్య)** నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో MPP, ZPTC స్థానాలు బీసీలకు కేటాయించాలని బీసీ సంఘం యూత్ మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ముఖ్యంగా సగానికి పైగా బీసీ జనాభా ఉండి అధిక ఓట్లు బీసీలే వున్నాయి ఈ స్థానిక ఎన్నికలలో బీసీ లకే కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ లు ఐక్యత తో పోరాడి పని చేస్తూ రానున్న రోజులలో ఏ ఎన్నికలు వచ్చిన బీసీ అభ్యర్థులకి అండగా ఉండాలన్నారు. బీసీ యువకులని చైతన్యం చేయడం కోసం మండలంలో రౌండ్ టేబుల్ సమావేశాలు, యువ సమ్మేళనాలు,బీసీ విద్యావంతుల సమావేశాలు ఏర్పాటు చేస్తామని నాంపల్లి సతీష్ తెలియజేసారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 17/07/2025,** గురువారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 12,95,248/-**

**శ్రీ స్వామి వారికి 600 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 30,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 49,450/- |
| కైంకర్యములు | - | ----- |
| సుప్రభాతం | - | 4,900/- |
| బ్రేక్ దర్శనం | - | 98,700/- |
| వ్రతాలు | - | 26,400/- |
| వాహన పూజలు | - | 7,400/- |
| VIP దర్శనం | - | 1,05,000/- |
| ప్రచారశాఖ | - | 7,790/- |
| పాతగుట్ట | - | 5,790/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,63,500/- |
| యాదఋషి నిలయం | - | 40,512/- |
| సువర్ణ పుష్పార్చన | - | 41,716/- |
| శివాలయం | - | 4200/- |
| శాశ్వత పూజలు | - | 15,000/- |
| పుష్కరిణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 5,07,850/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 1,27,232/- |
| ప్రసాద వితరణ | - | 21,000/- |
| లీజస్ | - | ---- |
| ఇతరములు | - | 37,908/- |



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### బోధి ధర్మ యోగ హెల్త్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సీత భాస్కర్

**భూదాన్ పోచంపల్లి, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని బోధి ధర్మ యోగ హెల్త్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం నాయకులు ఈ పూరి ముత్యాలు, సంగెం చంద్రయ్య, కొయ్యడ సంధ్య కాశీనాథ్ ఆధ్వర్యంలో జరిగింది. నూతన అధ్యక్షుడిగా సీత భాస్కర్ , ఉపాధ్యక్షులుగా కొయ్యడ లింగస్వామి, కడవేరు చంద్రశేఖర్ , ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ, సాయి కార్యదర్శిగా దోర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్, కోశాధికారిగా కొండమడుగు మల్లేష్, ప్రచార కార్యదర్శిగా సిరిమల్లె పరమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వనం వెంకటేష్ , యోగ ఆర్గనైజర్ గా భావండ్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా దోర్నాల బాలరాజు విడెం విష్ణు కాటిక ఐలయ్య సీత జగదీష్ పెండం భాను ప్రకాష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డాక్టర్ సీత భాస్కర్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. తాను రెండోసారి అధ్యక్షుడిగా ఎన్ను కోవడం పట్ల ఆయన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జక్కుల

**వలిగొండ, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన నల్ల సాయిలు బుధవారం అనారోగ్య కారణాలతో మృతి చెందగా గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జక్కుల నరసింహా యాదవ్ మృతదేహాన్ని సందర్శించి



పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల లక్ష్మయ్య, మర్రి నాగరాజు, జినుకల కృష్ణ, కసరబోయిన అంజయ్య, జినుకల యాదయ్య, జినుకల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణదేవ కరుణించు...

### వనదేవతలకి నీళ్ళు ఆరగింపు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** వర్షాలు లేక పత్తి, వరి ఇతర పంటలు వేసుకోలేక, వానలు రాక వ్యవసాయం చేసుకోలేక వరుణదేవ కరునించమని మండలంలోని జనంపల్లి గ్రామంలో



గురువారం నాడు మహిళలు మహిళలు బతుకమ్మ ఆట అడి, వనదేవతలకి నీళ్ళు ఆరగింపు చేసి వేడుకున్నారు. ఇలా చేస్తే వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురుస్తాయని నమ్మకంతో ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. అనంతరం మహిళలు చుట్టు కాముడు వేస్తూ వరుణ దేవుడు, గంగమ్మ తల్లి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలకు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి

**వలిగొండ, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వెలువర్తి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పరచాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి అన్నారు. గురువారం ఇటీవల నూతన ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో జి.జలందర్ రెడ్డి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించడానికి



గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయన ఎంపీడీవోను శాలువాతో ఘనంగా సన్మానించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వి నరేందర్, నాయకులు తక్కెళ్ళ ఐలయ్య, ఎడవల్లి మల్లేశం, చెముడాల కిష్టయ్య, కల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చేనేత భరోసా అందరికి ఇవ్వాలి

### చేనేత కార్మికులందరికి రుణమాఫీ చెయ్యాలి

**గట్టుప్పల, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** జియో ట్యాగ్ ఉన్న చేనేత కార్మికులందరికి చేనేత భరోసా కల్పించాలని చేనేత రుణమాఫీలో నిబంధనలు సడలించాలని చేనేత కార్మికులతో నిరసన వ్యక్తం చేసి చేనేత రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం ప్రభుత్వన్నీ డీమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల మగ్గాలకు జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికునికి రూ. 18 వేలు అనుబంధ కార్మికునికి రూ.6 వేలు వెంటనే నిబంధనలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు రుణము తీసుకున్న ప్రతి చేనేత కార్మికునికి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేయాలని డీమాండ్ చేశారు.అర్హులైన చేనేత కార్మికులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని కోరారు.

చేనేత చీరలను ప్రభుత్వం కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలని చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.అర్హులైన నేత కార్మికులకు జియో ట్యాగ్ నెంబర్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు చేరుపల్లి సతయ్య, ఇడం బుచ్చయ్య, రాపోలు సతయ్య, గడ్డం నర్సింహా, కుకూడాల అశోక్ ,చేరుపల్లి చంద్రమోలి, జెల్ల మరయ్య,చేరుపల్లి కృష్ణయ్య దోర్నాల నర్సింహా,శంకరయ్య,గంజి పెద్దులు, కర్నాటి యాదయ్య, సామల అంజయ్య, పెదగని నర్సింహా,జెల్ల పరమేశ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి జయంతి

**భూదాన్ పోచంపల్లి, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని వినోబా మందిరంలో ప్రథమ భూదాత వెధిరె రామచంద్రారెడ్డి 128వ జయంతి వేడుకలు గురు వారం ఘనంగా నిర్వహించారు. ఆయన కాంస్య విగ్ర హానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పేదలకు 100 ఎకరాలు భూమిని దానం చేసిన మహానీ యుడని, ఆయన ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రాయం కావాలని ఆయన చేసిన సేవలను పలువురు కొనియా డారు. చౌటు ప్పల్ చౌరస్తాలో వెదిరె రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని, ఈ కార్యక్రమాని కి అన్ని వర్గాలు, అఖిలపక్షంతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత సర్వోదయమండలి అధ్యక్షుడు తూర్పునూరి కృష్ణ గౌడ్ , తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు వెధిరే సాగర్ రెడ్డి, రామ చంద్రారెడ్డి కుమారులు, నాయకులు గునిగంటి మల్లేష్ గౌడ్ , పెద్దల చక్రపాణి, వంగూరి రాజు, కుక్క కుమార్ , కొమ్ము లక్ష్మణ్, చే రాల చిన్న నరసింహ, ఇబ్రహీంపట్నం అంజయ్య, ఎడ్ల లింగస్వామి, రామచంద్రారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## జనంపల్లి గురుకుల పాఠశాల ఆకస్మిక సందర్శన

### - చేసిన లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** మండలంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ లో భాగంగా లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాజు సమక్షంలో విద్యార్థులకి కల్పించే భోజన సదుపాయాన్ని ప్రిన్సిపాల్ సమక్షంలో పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పాఠశాల ప్రాంగణంలో పరిసరాల పరిశు భ్రత, వంట గది, మరుగుదొడ్లు, ఇతర వసతులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి న్యాయ సేవా అధికార సంస్థ ఉపయోగం, వినియోగం, సమస్యలు ఉంటే లీగల్ టీమ్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



## దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**దేవరకొండ, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలో బస్టాండ్ వద్ద మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంత గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డిగారి జన్మదిన వేడుకలు నిర్వహించబడును. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు



రమావత్ రవీంద్ర కుమార్ హాజరు కానున్నారు. కావున దేవరకొండ నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ హెూదాలలో ఉన్న పార్టీ ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు అభిమానులు తప్పక విచ్చేయగలరని కోరుతున్నాము.

## ఉరి వేసుకుని యువకుడు మృతి


**మోత్కూరు, జూలై17(వార్త వేదిక సూర్య)** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సాయినగర్ కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కందుకూరి మున్నా (22) అనే యువకుడు గురువారం సాయిబాబా ఆలయం సమీపంలో తన తల్లిదండ్రులు అద్దెకు ఉంటున్న భవనం లోని బాత్రూమ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక పోలీసులు, తెలిపిన వివరాల ప్రకారం, మున్నాపై గతంలో ఓ మైనర్ బాలికతో సహజీవనం చేస్తున్నాడని ఆరోపణలు ఎదుర్కొన్నారు.. ఆ బాలిక అనుకోని పరిస్థితుల్లో నాలుగు నెలల క్రిందట ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న బాలిక మైనర్ కావడంతో మున్నాపై పోస్కో



చట్టం క్రింద అప్పట్లో కేసు నమోదు అయ్యింది . ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కొద్ది రోజుల క్రితం జైలు నుండి విడుదలై ఇంటికి వచ్చిన మున్నా మనస్థాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నాడని మృతుని తండ్రి కందుకూరి మురళి ఫిర్యాదు ఇచ్చిన పిర్యాదు మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుని తండ్రి కందుకూరి మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీఐ సి. వెంకటేశ్వర్లు విలేకరులకు తెలిపారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుని కలిసిన మల్లేశం

**మోత్కూరు జూలై17(వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు"ను గురువారం నాడు ఆయన నివాసంలో.మోత్కూరు మండల ఉపాధ్యక్షుడు



రాదారపు మల్లేశం కలిసి ఆత్మీయ సన్మానం చేసినట్లు మల్లేశం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపిని గ్రామ గ్రామాన గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని రామచంద్ర రావు సూచించినట్లు మల్లేశం తెలిపారు ఆయన వెంట మండల నాయకులు బత్తిని సతీష్ ఉన్నారు..

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి

**మోటకొండూర్, జూలై17(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలలోని నాంచారి పేట గ్రామానికీ చెందిన పోతగాని వినోదా సాయిలు గౌడ్ కుమారుడు పోతగాని మధు గౌడ్ లా నిశ్చితార్థ వేడుక ఆత్మకూరు మండలం



కేంద్రంలోని పియస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తేలికపాటి వర్షానికి మోరీ ధ్వంసం

**మోత్కూరు, జూలై17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో నాణ్యత లేకుండా నిర్మించిన మోరీలు గురువారం సాయంత్రం కురిసిన స్వల్ప వర్షానికి మోరీలు దెబ్బ తినడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం లాగా కనిపిస్తుంది. ఈ క్రమంలో నిర్మాణం జరుగుతున్న సమయంలో క్యూరింగ్ చేయకపోవడం నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై స్థానికులు



పలుమార్లు ఆందోళన చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం ఫలితంగా మున్సిపల్ పరిధిలోని నార్కెట్ పల్లి రోడ్డులో ఇందిరానగర్ కాలనీ ఎదురుగా రహదారి వెంటనే నిర్మించిన మోరీ గురువారం కురిసిన ఈ మోరీ నిర్మాణాలను గత రెండు నెలలుగా మున్సిపాలిటీ పరిధిలో ని అన్ని ప్రధాన కాలనీలో తో పాటు ప్రధాన రహదారులు వెంట మోరల్ నిర్మాణాలను చేపడుతున్నారు.. కొద్దిపాటి వర్షానికే100 మీటర్ల మోరీ కూలిపోయింది. నాణ్యత లేకుండా మోరీల నిర్మాణలను చేస్తున్న కాంట్రాక్టర్ వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయకపోవడంతో మోరల్ దెబ్బతింటున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి నాణ్యత లేకుండా నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






## జబ్బు చిన్న మల్లయ్య యాదవ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 17(వార్త వేదిక సూర్య):** చందంపేట మండల కేంద్రానికి చెందిన జబ్బు చిన్న మల్లయ్య యాదవ్ రెండు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో జబ్బు చిన్న మల్లయ్య యాదవ్ గారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, మాజీ ఎంపీపీ ఏడ్పుల గోవింద్ యాదవ్, మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు సాదిక్,మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, అనంతగిరి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్,నాయకులు ఎడ్ల రాములు,నక్క నర్సింహా,ఎం డీ ఖరీం, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎడ్ల గిరి తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ సేద్యం పరికరాలు( పైపులు,స్ప్రింక్లర్స్)లను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జూలై 17(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ వారు ఏర్పాటు చేసిన సూక్ష్మ సేద్యం పరికరాలు (పైపులు,స్ప్రింక్లర్స్)





పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, మంజూరు అయిన 18 మంది లబ్ధిదారులకు 18 సెట్లు సూక్ష్మ సేద్యం పరికరాలు (పైపులు,స్ప్రింక్లర్స్)లను పంపిణీ చేసిన దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా వ్యవసాయం,విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు.

రైతులు స్ప్రింక్లర్ ను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని కోరారు.

ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిది. ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉన్నాయని ,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500రూపాయలు బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతులకు ప్రోత్సహిస్తుంది అని అన్నారు.

భారత దేశంలో ఎక్కడ లేని విధంగా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు చేశాం అని అన్నారు.

ఇప్పటి వరకు నల్గొండ జిల్లాలో దేవరకొండ నియోజక వర్గానికి 900 సెట్లు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్**

**నల్లగొండ,జూలై 17 (వార్తా వేదిక సూర్య):** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ మరియు లోన్ యాప్ లను అరికట్టాలని, జులై 24 నకరేకల్ లో ప్రారంభమై ఆగస్టు 02 న మిర్యాలగూడ వరకు జరిగే, సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. గురువారం దొడ్డి కోమరయ్య




భవన్ లో సైకిల్ యాత్ర సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద యువజన సంఘం ఉందన్నారు. అట్లాంటి డివైఎఫ్ఐ నేడు యువతను పట్టిపీడిస్తు బానిసలు చేస్తున్న గంజాయి డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్యం చేయడానికి సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు . దేశంలో యువత నేడు పలు రకాల వ్యసనాలకు బానిసలు అవుతు సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని అన్నారు. యువతలో మార్పు తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు వడ్డ గాని మహేష్, కట్ట లింగస్వామి నాయకులు బి లింగరాజు, అలివేలు, ఎన్ నాగయ్య, జి మహేష్, ఎం కిరణ్, వై యాదగిరి, జి రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కి వినతి పత్రం

**దేవరకొండ, జూలై 17(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా దేవరకొండ మండల పరిధిలోని కొండ భీమనపల్లి గిరిజా నగర్ తండా బొల్లిగుట్ట తండా ద్వారా వెళ్లే జాతీయ రహదారి నెంబర్ 167 (కోదాడ – జడ్చర్ల) కొండ భీమనపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీ రోడ్డు మధ్యలో డివైడర్లు లేక తరచూ ప్రమాదాలు జరుగుచున్నందున డివైడర్లు మంజూరు చేయగలరని కొండ భీమనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునుకుంట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఎర్ర ఆంజనేయులు గ్రామ శాఖ అధ్యక్షులు వర్రె వెంకటయ్య సీనియర్ నాయకులు జి పాండు కార్యకర్తలతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారికి వినతిపత్రం అందించారు జాతీయ రహదారి 167 (కోదాడ జడ్చర్ల రాయచూర్) 03 రాష్ట్రాలకు తెలంగాణ ఆంధ్ర కర్ణాటక కు మా గ్రామాలు అనుసంధానంగా ఉన్న కారణంగా అనేక పెద్ద వాహనాలు కార్లు ఇతర వాహనాలు నిత్యం వేల సంఖ్యలో మా గ్రామాల నుండి వెళ్లే రహదారి కి డివైడర్లు ఏర్పాటు చేయని కారణంగా నిత్యం అతి భయంకర ప్రమాదాలు జరుగుచున్నవి ఇటీవల కాలంలో ప్రమాదాల బారిన పడి 07 ఏడుగురు వ్యక్తులు మరణించారు కొందరు వ్యక్తులు తీవ్రమైన గాయాల బారిన పడినారు మూగజీవాలకు ప్రాణ నష్టం చాలా ఇబ్బందులు కలుగుచున్నాయి.

కనుక ఈ విషయమును భౌతికంగా పరిశీలించి పై తెలిపిన గ్రామాల నుండి వెళ్లే జాతీయ రహదారిలో డివైడర్లు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని మా గ్రామాల ప్రజల



మరియు మూగజీవాల ప్రాణ నష్టం మరియు గాయాల బారి నుండి రక్షించగలరని కోరినారు.

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పందిస్తూ అతి త్వరలోనే డివైడర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి సత్యనారాయణ కడారి నాగరాజు శరావత్ బాలు జబ్బు లోకేష్ ఎర్ర యాదయ్య పగిళ్ల చంద్రయ్య శరావత్ ఈశ్వర్ నందోజు జగన్ చారి జబ్బు మల్లయ్య ఎర్ర నగేష్ రత్నావత్ రాహుల్ రత్నావత్ సేవాలాల్ పాల్గొన్నారు.

# పేదలు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నారు

**నల్లగొండ, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** గత నాలుగు సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న అర్హత కలిగిన ఆసరా పెన్షన్ దారులందరికీ వెంటనే మంజూరు చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం నల్గొండ పట్టణ సెంటర్ బాధ్యుల సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022 నుండి గత ప్రభుత్వ కాలంలో రెండు సంవత్సరాలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 నెలల నుండి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదని అన్నారు. అర్హత కలిగి న వృద్ధాప్య, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బోదకాలు, టి బి వ్యాధిగ్రస్తులు, కల్లుగీత, చేనేత వృత్తిదారులు వందలాదిమంది దరఖాస్తులు పెట్టుకొని కొత్త పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్లు 4000ను 6000 లకు 2000 ను 4000 లకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపు అమలు చేస్తామని వాగ్దానం చేసి 20 నెలలు గడిచిపోయిన అతిగతి లేదని అన్నారు. మహిళలకు 2500 ఇస్తామని మహాలక్ష్మి అని పథకం పెట్టి విస్మరించారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆసరా పెన్షన్లు కొత్తవారికి ఇస్తూ, అన్ని రకాల పెన్షన్లను ఇచ్చిన హామీ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. త్వరలో ఆసరా పెన్షన్ల సమస్యపై నల్గొండ పట్టణంలో అన్నీ వార్డులలో సర్వేలు నిర్వహించి ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష

### గ్రౌండింగ్ మొదలుకొని ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలి

### జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి

**నల్లగొండ,జూలై 17 (వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. గ్రౌండింగ్ మొదలుకొని ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని చెప్పారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి , గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిలలో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వారి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు.



## ప్రజా కళాకారుడు పల్లె నర్సింహాను శాలువాతో సత్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


**దేవరకొండ, జూలై 17 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ మండలంలోని పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లె నర్సింహా కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమించిన ప్రముఖ ప్రజాకళాకారుడు ,రచయిత పల్లె నర్సింహా ను గురువారం నాడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో పల్లె నర్సింహను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నీరు పేద కుటుంబానికి చెందిన పల్లె నర్సింహా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఊరూరున జరిగే సమావేశాలు భహిరంగ సభలలో ,రాష్ట్ర స్థాయిలో పల్లె నర్సింహా పాట ఒక ప్రత్యేకత మరియు కళారంగం సమస్యల పరిష్కారం కోసం , సమాజ మార్పుకోసం నిరంతరం పాటలు పాడుతూ ప్రజలను చైతన్యం చేస్తున్న ప్రజా కళాకారుడు ,తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా ను ప్రభుత్వం గుర్తించడం మంచి పరిణామం అని,కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పల్లె నర్సింహా మాట్లాడుతూ సలహా మండలి సభ్యులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి మరియు సిపిఐ నాయకులు ,ప్రజాసంఘాలకు ధన్యవాదములు తెలిపారు.

తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ,నేటి యువత గంజాయి ,డ్రగ్స్ ,మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని ,నేటియువతను చైతన్యం చేయవలసిన అవసరం ఉన్నదని , గంజాయి , డ్రగ్స్ అంతం కోసం పాటల ద్వారా గ్రామాలలో పట్టణంలో అవగాహన కల్గించి,యువతలో మార్పుకు కృషి చేస్తానని పల్లె నర్సింహా అన్నారు








# ఫిట్నెస్ లేని ప్రైవేట్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలి

**ప్రైవేట్ పాఠశాలల బస్సులలో విద్యార్థుల ఓవర్ లోడింగ్**

**ఓవర్ లోడింగ్‌తో బస్సులు నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్**

యాదాద్రి భువనగిరి,జూలై 17 (వార్త వేదిక సూర్య): ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బస్సులలో విద్యార్థులను ఓవర్ లోడింగ్‌తో ఇరికించి ఒకరిపై ఒకరిని కూర్చోబెడుతూ నడుపుతున్న పాఠశాలల బస్సులను సీజ్ చేసి సంబంధిత పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్టీవో గారికి వినతిపత్రం అందజే



యడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు మండలాలలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను ఓవర్ లోడింగ్ తో పాఠశాలకు తరలిస్తూ ఒకరిపై ఒకరిని కూర్చోబెడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ హింసిస్తున్నారని అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మచ్చ సందీప్ వినయ్ చిప్పలపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్, జూలై 17 (వార్త వేదిక సూర్య):
చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం ఆశ్రయ్ ఆకృతి సంస్థ – కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్ ఈఎన్ టీ / హియరింగ్ / ఇతర వైకల్య స్క్రీనింగ్ అవగాహన ప్రోగ్రామ్ క్యాంపులు నిర్వహించి




మైనపుతో గుర్తించబడిన లబ్ధిదారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఈఎన్ టి డాక్టర్ దివ్య, ఆడియోలాజిట్ నరేష్, మల్టీ డిసిప్లినరీ రెహాబ్ స్పెషలిస్ట్ మహేష్, ఆశ్రయ్ ఆకృతి బృందం పాల్గొన్నారు.








# త్రినిటీ పాఠశాలలో ఘనంగా ఏమోజీ దినం





చౌటుప్పల్, జూలై 17 (వార్త వేదిక సూర్య):
ప్రపంచ ఎమోజీ దినం సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థలలోనే అప్పర్ కేజీ విద్యార్థినీ విద్యార్థులకు ఆహ భావాలు ఏ విధంగా ముఖ కావలికలతో తెలుపాలో నేర్పించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల గారు ఎమోజి అనగా సంక్షిప్తంగా మన







భావాలను ఎదుటి వారికి తెలుపడాన్నే ఎమోజి అంటారు ముఖ కవళికలలో ఆహాభావాలను,భావోద్వే గాలను నేర్చుకొని తెల్పడంలో ఉన్న సంతోషాన్ని చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు




ప్రదర్శించడం అబ్బురంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యా ర్థులు చిరునవ్వు, వేడుకల సంబరాలు,ఆనంద భాష్పాలు,పగలబడి నవ్వడం,విచారం,బాధ నోరు మెదపక పోవడం, కోపం, చిరాకు, ఆలోచించడం,ఏడవడం, బిగ్గరగా ఏడవడం, రుచిగా ఉందని తెలపడం, సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కడం, నిద్రపోవడం,చిలిపితనం సిగ్గు పడడం లాంటి భావాలను ముఖ కవళికలతో ప్రదర్శించిన విద్యార్థినీ విద్యార్థుల కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ కేవీ బిక్షమ్యారావు గారు ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో భావోద్వేగాలను నేర్పిన సమన్వయకర్తలు లోవకుమారి, పూజిత, సుమలత, భార్గవి, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ**

చౌటుప్పల్, జూలై 17 (వార్త వేదిక సూర్య):
ఈ నెల 22న నిర్వహించే యాదాద్రి భువనగిరి జిల్లా చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను విజయవంతం చెయ్యాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ కోరారు. చౌటుప్పల్ మండల ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, వి హెచ్ పి ఎస్ నాయకుల సమావేశం గురువారం ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాదిగ, బి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బర్రె శంకర్ లు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ. 6వేలకు పెంచాలని, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికుల పెన్షన్ రూ. 4వేలకు పెంచాలని, పూర్తి స్థాయి కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 13న నిర్వహించబోయే ఛలో హైదరాబాద్ విజయవంతం చేయడానికై ఈ నెల 22న యాదాద్రి భువనగిరి జిల్లా సన్నాహక సభను భువనగిరి గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు.




ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఎర్ర వీరన్న, చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, బొబ్బిళ్ళ అలివేలు, మారగోని అంజయ్య, గడ్డం ప్రభాకర్, జాల లింగస్వామి, రత్నం అనిల్ కుమార్, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర గౌతం, దొనకొండ కిరణ్, కుంటి గణేష్, బర్రె సంపత్ లు పాల్గొన్నారు.




# కొండాపూర్‌లో ఎస్ఆర్‌హెచ్ ఫ్యామిలీ సెలూన్‌ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, జూలై 17 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ కేబినెట్ సినిమాటోగ్రఫీ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, టాలీవుడ్ నటి దివి వాద్య, ప్రగ్యా నయన్ లతో పాటు ఎస్ఆర్‌హెచ్ మేనేజింగ్ డైరెక్టర్లు రమేష్, ఉపేందర్ తో కలిసి ప్రారంభించారు.
లగ్జరీ బ్యూటీ అండ్ గ్రూమింగ్‌లో కొత్త



అధ్యాయాన్ని తెలుపుతూ చలనచిత్రం, వ్యాపార సంఘాల నుండి గౌరవనీయమైన అతిథుల కలయికతో గుర్తించబడింది. ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ అనేది ఒక ప్రీమియం యునిసెక్స్ సెలూన్, ఇది హెయిర్‌కేర్, స్కిన్‌కేర్, మేకప్, గ్రూమింగ్‌లో ప్రపంచ స్థాయి సేవలను అందిస్తుంది. ఆధునిక అత్యాధునిక సాంకేతికతతో రూపొందించబడిన ఈ ఫ్యామిలీ సెలూన్ తన ఖాతాదారులకు అందం అనుభవాలను పునర్నిర్వచించడమే లక్ష్యంగా పెట్టుకుంది.ది ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకారెడ్డి మాట్లాడుతూ "ఎస్ఆర్‌హెచ్ ఫ్యామిలీ సెలూన్ కేవలం వ్యాపారమే కాదు–ఇది స్థానిక ఉపాధిని సృష్టిస్తోంది, ప్రపంచ స్థాయి సేవా ప్రమాణాలను ప్రోత్సహిస్తోంది. వ్యవస్థాపకులు సిబ్బందిని నేను అభినందిస్తున్నాను, వాటిని మరింత విస్తరించాలని ఆశిస్తున్నాను.ష అని అన్నారు.



జీని డయాగ్నోస్టిక్స్ హైదరాబాద్ వారి అద్వరియంలో
మెడికల్ హెల్త్ చెకప్
శాంపిల్ కలక్షన్ సెంటర్స్ - చౌటుప్పల్

| | |
|---|---|
| Sudha Diagnostics | 9948108694 |
| Sudha Childrens Hospital | 9848385670 |
| Sri Venkateshwara Diagnostics | 9848960176 |
| Sri Sai Lab | 8096499784 |
| Sri Kaathyayini Diagnostics | 9505454039 |
| Siddhartha Lab | 9666672460 |
| Sathya Diagnostics | 9704905607 |
| Sai Jyothi Diagnostics | 9848073272 |
| Madhava Reddy Lab | 9494770939 |
| Sri Balaji diagnostics | 95057 80515 |
| DNR diagnostics | 9866038801 |
| Swapna diagnostics | 9848071430 |

చిన్న కొండూరు రోడ్, గాంధీ పార్క్ దగ్గర,చౌటుప్పల్
గమనిక: రక్త నమూనాలు ఇవ్వడానికి ముందుగా ఉదయం ఎలాంటి ఆహారపదార్థాలు తినరాదు
Choutuppal www.geniediagnostics.in geniediagnostics@gmail.com

## 'కింగ్‌డమ్' నుంచి హృదయాన్ని తాకే

# భావోద్వేగ గీతం

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'కింగ్‌డమ్'. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, 'హృదయం లోపల' గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతం 'అన్న అంటేనే' విడుదలైంది. 'కింగ్‌డమ్' నుంచి 'అన్న అంటేనే' గీతాన్ని బుధవారం(జూలై 16) సాయంత్రం విడుదల చేశారు నిర్మాతలు. ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. 'కింగ్‌డమ్' కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా 'అన్న అంటేనే' గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ, బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే 'అన్న అంటేనే'. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. 'అన్న అంటేనే' గీతాన్ని అనిరుధ్ స్వరపరచడంతో పాటు ఆలపించడం విశేషం. తనదైన సంగీతంతో, గాత్రంతో అనిరుధ్ మరోసారి కట్టిపడేశారు. వరుస బ్లాక్‌బస్టర్ గీతాలను అందిస్తూ, పాట పాటకు తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న అనిరుధ్.. ఇప్పుడు ఈ భావోద్వేగ గీతంతో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. కృష్ణకాంత్ అందించిన సాహిత్యం అందరినీ కదిలించేలా ఉంది.



# ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్'

ఆగస్టు 8 న తెలుగు సినీ ప్రియులకు 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ విందుభోజనం రెడీ అవుతోంది. ఈ సినిమా చూసిన వాళ్లకు ఓ మంచి విందు భోజనం ఆరగించిన ఫీల్ కలగబోతుందని చెబుతోంది చిత్ర టీమ్. తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమౌతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. దర్శకుడు మాట్లాడుతూ" ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది. సినిమా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మీ హృదయాలను హత్తుకునే ఎమోషన్‌ను ఇస్తుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే సంతృప్తిని పొందుతారు' అన్నారు. ఆగస్టు 8న అత్యధిక థియేటర్స్‌తో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామని నిర్మాత తెలిపారు.





## రాష్ట్రపతి భవన్‌లో

# 'కన్నప్ప' ప్రత్యేక ప్రదర్శన

విష్ణు మంచు ప్రధాన పాత్రలో డా. ఎం. మోహన్ బాబు నిర్మించిన చారిత్రక ఇతిహాసం 'కన్నప్ప'ను ఇటీవల న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శించారు. ఈ ప్రత్యేక ప్రదర్శనకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు హాజరయ్యారు. శివ భక్తుడైన భక్త కన్నప్ప చరిత్రను మరోసారి చూసి వారంతా మురిసిపోయారు.

ఈ చిత్రానికి ప్రముఖుల నుండి అద్భుతమైన సానుకూల స్పందన వచ్చింది. 'కన్నప్ప' చిత్రంలోని భావోద్వేగాలు, విజువల్స్, ఆధ్యాత్మిక భావనల్ని ప్రశంసించారు. 'కన్నప్ప'లోని చివరి 40 నిమిషాలు అద్భుతంగా ఉండటంతో పాటుగా ఇది ప్రేక్షకులపై శాశ్వత ముద్ర వేస్తున్న సంగతి తెలిసిందే.

విష్ణు మంచు నటన అందరికీ గుర్తుండిపోతుంది. అతని నటన, స్క్రీన్ ప్రజెన్స్ మీద దేశ వ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఈ చిత్రాన్ని చూసిన ప్రతి ఒక్కరూ విష్ణు నటన గురించి ప్రశంసలు కురిపించారు. ప్రేక్షకులు, విమర్శకులు, తోటీ ఆర్టిస్టులు, సినీ ప్రముఖులు ఇలా అందరూ విష్ణు గురించి మాట్లాడుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రపతి భవన్‌లో ఈ ప్రత్యేక ప్రదర్శన తెలుగు సినిమాకు గర్వకారణమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రత్యేక ప్రదర్శనతో వారసత్వం, భక్తి, సినిమాటిక్ ఎక్సలెన్స్‌ను మిళితం చేసిన ఈ చిత్రానికి జాతీయ గుర్తింపు లభించినట్టు అయింది.

# 'జూనియర్' ఫస్ట్ డే చూడాలన్న ఇంట్రస్ట్‌ని క్రియేట్ చేసింది- ఎస్ఎస్ రాజమౌళి

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. జెనీలియా కీలక పాత్ర పోషిస్తున్నారు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్ కి



ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా జూలై 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సాయి గారు ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు మంచి కథతో ఒక చిన్న సినిమా చేస్తున్నారని అనుకున్నాను. కానీ శ్రీలీల, జెనీలియా, రవిచంద్రన్ గారు, దేవి శ్రీ ప్రసాద్, సెంథిల్, పీటర్, ఇలా ఒక్కొక్క ఎడిషన్ చూస్తుంటే ఒక పెద్ద సినిమాకి ఎలా అయితే నటీనటులు టెక్నీషియన్స్ ఉంటారు అలా పెట్టుకుంటూ తీసుకెళ్లారు. చాలా పెద్ద సినిమా చేశారు. సినిమా 1000 ం ప్లస్ స్క్రీన్స్ లో రిలీజ్ అవుతుందంటే దానికి కారణం ఆడియన్స్ లో ఉన్న ఇంట్రెస్ట్. ఆడియన్స్ కి ఈ సినిమాని ఫస్ట్ డే చూడాలనే ఆసక్తి క్రియేట్ అయ్యింది. సినిమాని ఈ లెవెల్ కి తీసుకొచ్చిన సాయిగారిని అభినందిస్తున్నాను. జెనీలియా అప్పుడు ఎలా వుందో ఇప్పుడూ అలాగే ఉంది. సెంథిల్ ఈ సినిమాలో కొత్త జెనీలియాని చూపిస్తారని నమ్మకం ఉంది. దేవి ఎప్పుడు కూడా తన మ్యూజిక్ తో సినిమాని ఎలివేట్ చేస్తాడు. వైరల్ వయ్యారి ఎంత వైరల్ అయిందో మళ్లీ దాని గురించి స్పెషల్ గా చెప్పక్కర్లేదు. ఈ సినిమా ఈ సినిమాని ఫస్ట్ డే చూడాలనే ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేయించిన సాంగ్ అది. సెంథిల్ గురించి చెప్పాలంటే సొంత ఇంట్లో మనిషి గురించి చెప్పినట్టే ఉంటుంది. తను అద్భుతమైన టెక్నీషియన్. ఎక్కడ కాంప్రమైజ్ అవ్వడు. డైరెక్టర్ని కూడా కాంప్రమైజ్ అవ్వనివ్వడు. ఈ సినిమాకి తను బిగ్ ఎసెట్. పీటర్ క్రేజీ మ్యాన్. ఇంకా ఏదో బెటర్ గా చేయాలనే తపన తనలో ఉంటుంది. విపరీతంగా కష్టపడతాడు. పీటర్, సెంథిల్ ఇద్దరు కలిసి ఒక అబ్బాయి బాగా చేస్తున్నాడని చెప్పుతున్నారంటే.. కిరీటీకి అంతకంటే పెద్ద సర్టిఫికెట్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండదు. వాళ్ళ బాగా పొగుడుతున్నారంటే ఇది నిజంగా బెస్ట్ కాంప్లిమెంట్స్. ఈ సినిమా కిరీటీని తప్పకుండా పెద్ద స్థాయికి వెళుతుంది. శ్రీలీల అద్భుతమైన డాన్సర్. తను ఇంకా పెద్దస్థాయికి వెళుతుంది. రాధాకృష్ణ మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టు మీద ఉన్నారు. ఈ సినిమా కోసమే కష్టపడ్డారు. ఇంత అద్భుతమైన ప్రాజెక్టుని బయటకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమా మంచి ఫలితాన్ని ఇచ్చి తనకు మంచి పేరు తీసుకొస్తుంది. జూలై 18న సినిమా రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరూ థియేటర్స్ లో చూడండి. పైసా వసూల్ మూవీ ఇది. అందరికీ థాంక్యు'అన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**